# NANOS Patient Brochure

## Hemifacial Spasm

*Copyright © 2016. North American Neuro-Ophthalmology Society. All rights reserved. These brochures are produced and made available "as is" without warranty and for informational and educational purposes only and do not constitute, and should not be used as a substitute for, medical advice, diagnosis, or treatment. Patients and other members of the general public should always seek the advice of a physician or other qualified healthcare professional regarding personal health or medical conditions.*

# హెమీఫేషియల్ స్పాస్మ్

దీర్ఘకాలిక ప్రభావాలతో మొఖంలోని ఒక భాగం మొత్తంగా ప్రభావితమైనచో డాక్టరు దానిని హెమీఫేషియల్ స్పాస్మ్ గా గుర్తిస్తారు. మొఖంలోని ఒక వైపు కండరాలు పని చేయుట ఆగిపోవటాన్ని స్పాస్మ్ లేక కుచించుకుపోవటం అంటారు. స్పాస్మ్ కు గురైన వారి ముఖం కండరాలు కుచించుకుపోయిన వైపు ముదుచుకుపోయినట్లు, రెండవ వైపు మామూలుగా వుంటుంది. స్పాస్మ్ కనిపిరంచిన వైపు కన్ను మూసుకునిపోయి, నోటి చివర పై వైపునకు లాగినట్లుగా గట్టిగా వుండును. స్పాస్మ్ ఉన్న వైపు ముఖంలో కదలికలు పట్టివేయబడతాయి. మధ్య వయస్కులైన స్త్రీ, పురుసులు అందరూ సమానంగా దినికి గురి అవుతారు. స్పాస్మ్ శరీరాన్ని అంటిపెట్టుకొని నిద్రాణ స్థితిలో వుంటుంది. ఒత్తిడికి గురైనప్పుడు ఎక్కువగా, ఆందోళన చెందినప్పుడు తక్కువగా ఉండి, మరలా తిరిగి పెరగటం అనేది మందులు వడినప్పుడు జరుగును. కొంతమంది వ్యాధిగ్రస్థులలో ఆల్కహాలు తీసుకోవటం వల్ల స్పాస్మ్ తగ్గినట్లూగా గురించారు.కానీ ఆల్కహాలును చికిత్సకు అవసరమైన మోతాదులోనే తీసుకొవాల్సి ఉంటుంది.

మెదడులో ప్రారంభమైన ముఖంలోని నరాలు, దాక్కుని ఉన్న రక్తనాళాలు హెచ్.ఎఫ్.ఎస్. కు కారణాలు. ముఖంలోని నరాలు కుచించుకుపోకుండా వున్నప్పుడు శస్త్రచికిత్స ద్వారా ప్రత్యేకమైన ప్రదేశాలలో కొద్ది మొత్తంలో మెత్తని కణజాలంతో నింపుతారు. కాని బొటులినం టాక్సిన్ ఇంజక్షన్ల ద్వారా చికిత్స సురక్షితమైనది. దీనినే బొటాక్స్ అంటారు.

బొటులినం టాక్సిన్:

బొటాలినం టాక్సిన్ అనే బొటాక్స్ చికిత్స విధానం హెమీఫేషియల్ స్పాస్మ్ లో మంచి ప్రభావం చూపిస్తుంది. వ్యాధిగ్రస్థ ప్రదేశంలో చాలా కొద్ది మోతాదులో బొటాక్స్ ను చర్మం క్రింది భాగంలోకి పంపుతారు. కొద్ది రోజులలో కుచించుకుపోయిన ప్రాంతం బలం పుంజుకోవటానికి, విశ్రాంతిగా వుండటానికి రక్షణ కల్పించతం జరుగుతుంది. కంటి వైద్యులు, న్యూరాలజిస్టులు హె.ఎఫ్.ఎస్. సోకిన వారికి ఈ ప్రక్రియను చేయగలరు. డాక్టరుగారి సమక్షంలోనే జరుగుతుంది. దీనికి 5 నుండి 10 నిమిషాల సమయం పడుతుంది. ఈ ఇంజక్షన్ ప్రభావం 3 నెలల వరకు ఉంటుంది. దీనిని తిరిగి మరలా

తీసుకోవాల్సి ఉంటుంది. ఇంజక్షన్ చేసిన చోట చిన్న కమిలిన గాయంలాగా టూత దిగువకు వుండే విధంగా, అప్పుడప్పుడు రెండు విధాలుగా ఏర్పడతాయి. ఇంతకంతే మార్పులు ఏమీ ఉండవు.

ఫేషియల్ నెర్వ్ మిస్ డైరక్షన్ సిండ్రోము:

ఫేషియల్ నెర్వ్ మిస్ డైరక్షన్ సిండ్రోమును హెచ్.ఎఫ్.ఎస్. లాంటి బాధ పడేవారిలో నరాలను విరుద్ధ పద్ధతిలో కలపటం వలన ముఖ నరాల పక్షవాతం నుండి మునుపటిలా మారుతారు. దీనిని "బెల్స్ పాల్సి" అంటారు. చాలా సమయాల్లో నరాలు తిరిగి వెనుకకు పెరుగుతూ వాటిని పూర్వపు కండర స్థితికి వస్తాయి. కానీ కొన్ని సమయాల్లో దెబ్బతిన్న కందరాలకు బదులుగా కొత్తగా సంబంధిత కండరాలు ఏర్పడతాయి. మరికొన్ని కేసులలో దెబ్బతిన్న కండరాలతో కలిసి నాశనం కావచ్చు లేదా దెబ్బతిన్న కండరాలు కూడా కలిసి కొత్త కండరాలు ఏర్పడవచ్చు. ఈ విరుద్ధ పద్ధతిలో చేయుటవలన రోగి నోత్తి కదిలించిన కన్ను మూసుకొనును. లేదా కన్ను మూసుకొన్నప్పుడు నవ్వగలడు. బొటాక్స్ ఇంజక్షన్ అడ్డుపడిన వాటిని, అసాధారణ స్థితి నుండి సరైన పని విధానానికి తీసుకోవచ్చును.

తరచుగా అడుగు ప్రశ్నలు:

బొటాక్స్ ఇంజక్షన్ చేసిన తరువాత శరీరంలో ఆనవాల్లు కనిపెట్టగలమా?

లేదు. బొటాక్స్ ఇంజక్షన్ చర్మం కింద చేయుట వలన ఎటువంటి ఇబ్బందులు శరీరానికు ఉండవు. చాలా తక్కువ మోతాదులో అవసరమైన చోట చేస్తారు.

ఇంజక్షన్ చేసిన చోట బాధ పెడుతుందా?

చాలా సన్నని సూది వాడుట వలన నొప్పి ఉండదు. చాలా మంది చాలా కొద్ది సెకన్లు మాత్రమే ఇబ్బందిగా ఉందని చెప్పారు.